క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి విశేషపూజలు



శ్రీశైలంటెంపుల్ : లోకకల్యాణం కోసం శ్రీశైలదేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేషపూజలను దేవస్థానం ఈఓ, అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

క్షేత్రపాలకుడికి పరోక్ష సేవ

శ్రీశైల క్షేత్ర పాలకునిగా ప్రసిద్ధిగాంచిన బయలు వీరభద్ర స్వామి వారికి గురువారం అమావాస్య సందర్భంగా శాస్త్రోక్తంగా అధికారులు, అర్చకులు విశేషపూజలను నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రదోషకాల సమయంలో క్షేత్రపాలకుడైన వీరభద్రునికి పంచామృతాలతో అభిషేకాది అర్చనలను నిర్వహించారు.

అన్నదాన పథకానికి విరాళం



దాతలకు జ్ఞాపికను అందజేస్తున్న అధికారులు

శ్రీశైలంటెంపుల్ : శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి గురువారం గుంటూరుకు చెందిన ఎం.ధర్మారావు రూ.1,00,001 నగదు విరాళంగా అందజేశారు. విరాళాన్ని విరాళాల కేంద్రంలోని పర్యవేక్షకులు టి.హిమబిందుకు అందజేయగా, వారు దాతలకు స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

పాములపాడు: గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచు మాణిక్యమ్మ అన్నారు. గురువారం మండలంలోని వేంపెంట గ్రామంలో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ సహకారంతో బీసీ కాలనీలోని చేతి పంపునకు కొత్త పైపులు ఏర్పాటు చేశారు. పైపులు ఏర్పాటు చేయడంతో కాలనీలో నీటి సమస్య పరిష్కారమైందని వెల్లడించారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు దానమయ్య, శ్రీనివాసులు, లెనిన్‌బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

జూపాడుబంగ్లా: మండలంలోని తూడిచెర్ల గ్రామంలో తాగునీటి పైపులకు సర్పంచ్ బాల మద్దిలేటి, ఉపసర్పంచ్ చెన్నారెడ్డి, ఎంపీటీసీ దొడ్డా నాగమణి అధ్వర్యంలో మరమ్మతులు నిర్వహించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. గ్రామంలోని బీసీకాలనీలో తాగునీటి పైపులు లీకేజీకి గురికావటంతో రూ.3.50లక్షలు వెచ్చించి మరమ్మతులతో పాటు నూతన పైపులైన్ నిర్మాణం చేపట్టారు. గురువారం పూజకార్యక్రమాలు నిర్వహించి కుళాయిలకు తాగునీటిని సరఫరా చేయించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దొడ్డా సుధాకర్, సత్యనారాయణ, కుమ్మరి మధు తదితరులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి

కొత్తపల్లి: ప్రతిరైతు సాగు చేసుకున్న పంటను ఈ- క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయించుకొని ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఏఓ కె.మహేష్ సూచించారు. గురువారం మండలంలోని ఎర్రమఠం, ముసలిమడుగు, గుమ్మడాపురం పంటపొలాల్లో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఉపాధ్యాయుడి ఎంపిక



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు: మండలంలోని వెంకటాపురం హైస్కూల్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వలిబాషా ఈనెల 11న విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఉపాధ్యాయుడికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు దుశ్శాలువా, పూలమాలలతో వలిబాషాను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్ నాయక్, గాలీబ్, అహ్మద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

జూపాడుబంగ్లా: ఖరీఫ్‌లో సాగు చేసిన సోయాచిక్కుడు, మొక్కజొన్న పంటలలో సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆత్మ బీటీఎం ఉమామహేశ్వరి సూచించారు. గురువారం మండలంలోని తరిగోపుల, తర్తూరు గ్రామాల్లో వైఎస్సార్ పొలంబడి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మొక్కజొన్న, సోయాబి న్ పంటలను అధికారులతో పాటు రైతులు క్షేత్రస్థాయి ప్రదర్శన చేశారు. బీటీఎం మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు, సోయా చిక్కుడులో కాయతొలుచు పురుగు నివారణ కోసం తగిన రసాయనిక మందులను ఎప్పటికప్పుడు పిచికారీ చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణారెడ్డి, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పింఛన్ల మంజూరు

- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- లబ్ధిదారులకు నూతన పింఛన్ల పంపిణీ



లబ్ధిదారునికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు రూరల్ : జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా పింఛన్లను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆర్థర్ తెలిపారు. గురువారం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్ల కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్ల ద్వారా ప్రతి నెల 1వ తేదీన ఉదయం 5గంటలకే ఇంటి వద్దే పింఛన్ అందుతుందని చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మిడుతూరు: పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మాసపేట గ్రామసచివాలయ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లు లబ్ధిదారులకు అందించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో నూతనంగా దాదాపు 122 మందికి పింఛన్లు మంజూరు కావాడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు జనార్దన్ రెడ్డి, నాయకుడు మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

కొత్తపల్లి: దేశంలో పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం వైఎస్సార్‌సీపీనే అని నాగంపల్లి సింగల్ విండో సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, సర్పంచు బాల ఎల్లయ్య అన్నారు. గురువారం ఎర్రమఠం గ్రామ సచివాలయంలో నూతన పింఛన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తపల్లి మండల కేంద్రంలో జగనన్న ఇళ్లస్థలాల మండల కో-ఆర్డీనేటర్ గనమల పరశురాముడు పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. ఎర్రమఠంలో 27, కొత్తపల్లి గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు నూతనంగా పింఛన్లు మంజూరయ్యాయి.

99.60 శాతం పింఛన్ల పంపిణీ

పాములపాడు: మండలంలో 99.60శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ గోపీకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ వలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా మండలంలో మొత్తం పింఛన్లు 5,973 ఉండగా ఇప్పటి వరకు 5,949 పంపిణీ పూర్తి కాగా 24 మాత్రమే మిగిలి ఉన్నాయని వివరించారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో మండలం ప్రథమస్థానంలో ఉన్నట్లు తెలిపారు.



మిడుతూరులో లబ్ధిదారులరాలికి పింఛన్ అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పర్వత యుగంధర్‌రెడ్డి

నూతన ఫింఛన్ల పంపిణీ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలంలో నూతనంగా 32 మందికి ఫింఛన్లు మంజూరయ్యాయి. గురువారం 4వ సచివాలయం కన్వీనర్ జిల్లెల లక్ష్మీదేవి నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలునాయక్ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు ప్రవీణ్ దివ్యతేజ, గౌస్‌మొహిద్దీన్, నసిమున్నీసలు సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు.

పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ మిరియాల దాసు

నందికొట్కూరు: శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాల దాసు సూచించారు. గురువారం పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో గణేష్ కమిటీ, హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం రోజు రహదారుల వెంట మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఉర్దూ అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, మున్సిపల్ కమిషన్ కిషోర్, తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, సీఐ విజయభాస్కర్, ఎస్ఐ ఎన్వీ రమణ, కౌన్సిలర్లు మంగళి కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్ట్ శ్రీను, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయచవితి ప్రశాంతంగా జరుపుకోవాలి

ఆత్మకూరు: వినాయక చవితి పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య ప్రజలు జరుపుకోవాలని ఆత్మకూరు ఎస్సై కృష్ణమూర్తి సూచించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో గురువారం రాత్రి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

విగ్రహాలకు అనుమతులు తప్పనిసరి

పాములపాడు: వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోదల్చిన వారు పోలీసు స్టేషన్‌లో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ అశోక్ తెలిపారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద నియమ నిబంధనలు పాటించాలని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా స్థాయి పదవులకు ఎంపిక

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ పదవులను కేంద్ర పార్టీ కార్యాలయం గురువారం వెల్లడించింది. నంద్యాల జిల్లా పార్టీ కమిటీలో డీ మౌలాలి స్థానంలో జనరల్ సెక్రెటరీగా కే తిరుమల్లేశ్వరరెడ్డి, డీ వనజ స్థానంలో సెక్రెటరీగా ఎం. నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కే తిరుమల్లేశ్వరరెడ్డి స్థానంలో ఎం.ఉస్మాన్‌బేగ్, టీ నాగేశ్వర ప్రసాద్ స్థానంలో కే వెంకటరాముడు, జీ పీరయ్య స్థానంలో పబ్బతి రవి, షేక్ ఇనాయతుల్లా స్థానంలో పుట్ట రమణప్రసాద్, ఎం.నాగరాజు స్థానంలో ఎం. నాగఎల్లయ్య, ఎం.నాగపుల్లయ్య స్థానంలో సీ. సులోచనమ్మలను నందికొట్కూరు నియోజకవర్గం నుంచి ఎంపిక చేసింది.

నేడు డయల్ యువర్ డీఎం

నందికొట్కూరు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తునట్లు డీఎం నాగేశ్వరరావు గురువారం తెలిపారు. ప్రయాణికులు తమ ఇబ్బందులు, సమస్యలు చెప్పవచ్చన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు ప్రయాణికులు 99592 25799 సెల్ నెంబరుకు ఫోన్ చేయాలని కోరారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమం



బ్రాహ్మణకొట్కూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు సచివాయలం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట కోసం కట్టుబడే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసిన జగనన్న నేడు వారికి సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా కష్టాను తీరుస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలనను అందిస్తున్న జగనన్నను మరోసారి ప్రజలు దీవించాలని ఆయన కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రతీ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్ బాబు, ఎంపీడీఓ శోభారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ షుకూర్, హౌసింగ్ డైరెక్టర్ రమాదేవి, కౌన్సిలర్ ధర్మారెడ్డి, కొణిదేల సర్పంచ్ నవీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉదయ్‌కిరణ్‌రెడ్డి, హరిసర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి పెద్ద పీట



పనులను పరిశీలిస్తున్న ఏఎంసీ డీఈఈ సుబ్బారెడ్డి

నందికొట్కూరు: మార్కెట్ యార్డు అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఏఎంసీ డీఈఈ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డులో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. మధ్యలో ఆగిపోయిన షాపుల నిర్మాణ పనులకు రీ టెండర్‌కు పిలుస్తామని చెప్పారు. మార్కెట్ యార్డు డైరెక్టర్లు జలీల్ అహ్మద్, అబ్దుల్ గఫార్, రాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

జూపాడుబంగ్లా: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆర్డీఓ ఎం దాసు సూచించారు. తంగడంచె గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఆర్డీఓ పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అవసరమైన ర్యాంపులు, విద్యుత్, ఫ్యాన్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. తంగడెడంచె గ్రామంలో రోడ్డుమీదున్న పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గ్రామంలోనే ఉన్న మరో పాఠశాల గదిలోకి మార్చాలన్నారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణపై ఈనెల 16న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఉంటుందన్నారు. పార్టీల నాయకుల సలహాలు, సూచనలతో పోలింగ్ కేంద్రాలు మార్చేవి ఉంటే వాటిని చేర్పులు, మార్పులు చేస్తామన్నారు.

పాములపాడు: పోలింగ్ కేంద్రాల వివరాలు నమోదు చేయటంలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలని తహసీల్దార్ రత్నరాధిక సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలచే సమావేశం నిర్వహించారు.

మహానందిలో రుద్ర, చండీ హోమాలు

మహానంది: శ్రావణమాసం అమావాస్య సందర్భంగా మహానంది క్షేత్రంలో గురువారం రుద్ర, చండీ హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరవర్మ, హనుమంత శర్మ స్థానిక యాగశాలలో హోమాలు జరిపించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

శ్రీశైలంప్రాజెక్ట్: సైబర్‌నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టూ టౌన్ ఎస్సై గంగయ్య యాదవ్ సూచించారు. గురువారం రాత్రి సులేమాన్ సెంటర్‌లో వ్యాపారులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. స్మార్ట్ ఫోన్ల వలన సైబర్‌క్రైం పెరిగిపోతుందని, అప్రమత్తంగా ఉండి సైబర్ క్రైమ్‌కు గురికాకుండా ఉండాలన్నారు. అలాగే వినాయకచవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

మహానంది: తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు భవాణి, లీలావతమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రామలక్ష్మిలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించడంతో గురువారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ముఖ్యఅతిథిగా దేవస్థానం ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్ఈఓ రామసుబ్బయ్య, శంకర్, , రామయోగయ్య, చిన్నకాశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా విజయం వైఎస్సార్‌సీపీదే

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- వేల్పనూరులో రెండో రోజు కొనసాగిన 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

వెలుగోడు: వచ్చే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా వైఎస్సార్‌సీపీ సింగిల్ గానే పోటీ చేసి విజయం సాధిస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వేల్పనూరు గ్రామంలో గురువారం రెండో రోజు కొనసాగించారు. ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు బన్నూరు అంకిరెడ్డి, బన్నూరు తోయ జనాభారెడ్డి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి తమ ఇళ్ల వద్దకు ఆహ్వానించారు. ప్రతి ఇంటిని సందర్శించిన ఎమ్మెల్యే..నాలుగేళ్ల పాలనలో వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలతో పాటు వ్యక్తిగత ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పలువురు అనారోగ్యంతో బాధపడుతుండటంతో తన వంతుగా ఆర్థిక సాయం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతరం గ్రామంలోని ఎంపీపీ స్కూల్, మెడికల్ హెల్త్ క్యాంపు, రేషన్‌బియ్యం పంపిణీ వాహనాన్ని పరిశీలించారు. .

జగనన్న పాలనలో సంతోషంగా ప్రజలు

సీఎం వైయస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఏ గ్రామానికి వెళ్లినా లబ్ధిదారులు తమకు నవరత్నాలు అందాయని ఆనందంగా చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మేము సిద్ధంగానే ఉన్నామని, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేసినా మేము పట్టించుకోవాల్సిన పనిలేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, పల్లె వెంకట్రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేశం తిరుపంరెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, నాయకులు బన్నూరు వెంకట్రామిరెడ్డి, పోతం గోపాల్‌రెడ్డి, పోతం అంకిరెడ్డి, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో షేక్ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

855.60 అడుగులుగా శ్రీశైలం డ్యామ్ నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం జలాశయం నీటిమట్టం గురువారం సాయంత్రానికి 855.60 అడుగులకు చేరుకుంది. ఎగువజూరాల ప్రాజెక్ట్‌లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 7,803 క్యూసెక్కుల నీటిని శ్రీశైలానికి వదులుతున్నారు. జలాశయం నుంచి దిగువ ప్రాంతాలకు బుధవారం నుంచి గురువారం వరకు 5,302 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి హంద్రీనీవా సుజల స్రవంతికి 1,460 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా 2 వేల క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో 93.3620 టీఎమ్‌సీల నీరు నిల్వ ఉంది.

వైఎస్సార్ స్మృతివనంలో ఎఫ్‌డీపీటీ

ఆత్మకూరురూరల్: నాగార్జున సాగర్ – శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్‌గా ఇటీవల బదిలీ పై వచ్చిన కన్జర్వేటర్ మూర్తి గురువారం ఆత్మకూరు అటవీ డివిజన్‌లోని నల్లకాల్వ సమీపంలో ఉన్న వైఎస్సార్ స్మృతివనం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. స్మృతివనంలో అటవీ ఉత్పత్తులతో కూడిన ఒక స్టాల్‌ను ప్రారంభించారు. డీడీ పీటీ అలన్ చోంగ్ టెరాన్, రేంజర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో సినిమా షూటింగ్ సందడి



ఆలయ సమీపంలో షూటింగ్ దృశ్యం


కొత్తపల్లి: మండలంలోని సంగమేశ్వరంలో కృష్ణానదిలో గురువారం సినిమా యూనిట్ సభ్యులు షూటింగ్ చేస్తూ సందడి చేశారు. రెండు రోజుల నుంచి అసురబలి సినిమాకు చెందిన ఫైటింగ్ సన్నివేశాలను కృష్ణానదిలో మరబోట్లపై చిత్రీకరిస్తున్నారు.

ఘనంగా హిందీ దివస్

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం హిందీ దివస్ నిర్వహించారు. హిందీ అధ్యాపకుడు గరీబ్‌బాషాను కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు, జూనియర్ కళాశాల అధ్యాపక బృందం సన్మానించారు. అధ్యాపకులు అబ్దుల్‌జబ్బార్, కేశవులు, రామకృష్ణ, మద్దిలేటి పాల్గొన్నారు.

నందికొట్కూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సునీత హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందీ అధ్యాపకురాలు హేమలత, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపాలి



కొత్తపల్లిలో క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండల స్థాయిలో స్కూల్‌గేమ్స్ ఆధ్వర్యంలో జరిగే ఎంపిక పోటీలలో ప్రతి క్రీడాకారుడు ఉత్తమ ప్రతిభను కనపరచాలని నంద్యాల జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీనాథ్, ఎంఈఓ ఇనాయతుల్లా, సర్పంచు లక్ష్మీదేవి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆటల పోటీలను హెచ్ఎం సుబ్బారెడ్డి, ఎస్‌జీఎఫ్ మండల కో-ఆర్డీనేటర్ మురళీనాయక్‌ల . ఆధ్వర్యంలో ప్రారంభించారు. అండర్ 14, 17 కబడ్డీ విజేతగా కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్, వాలీబాల్ విజేతలు జెడ్పీహెచ్‌ఎస్ కొత్తపల్లి, దుద్యాల, ఖోఖో అండర్ – 17, 14 బాలికలు విజేతలు కేజీబీవీ కొత్తపల్లి, అండర్ – 17 జెడ్పీహెచ్‌ఎస్ దుద్యాల విజేతలుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సుంకన్న నాయక్, స్వప్న, రినాబేగం తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రీడా పోటీలు ప్రారంభం

వెలుగోడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలను ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు సర్పంచ్ జైపాల్, ఎంఈఓ, బ్రహ్మం నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకుడు షంషీర్ అలీ ఖాన్, ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ రావు ప్రారంభించారు. పోటీలలో దాదాపు 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ మండల ఇన్‌చార్జ్ సురేష్, ఎంపీటీసీ రఫిక్ బాషా, రైతు సంఘం అధ్యక్షుడు రమణ, పీఈటీలు సురేష్ నాయుడు, ఓబులేష్, రామ్ సుబ్బయ్య, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

పాములపాడు: స్థానిక ఏఎస్ఆర్ జెడ్పీహెచ్ స్కూలులో రెండు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. హెచ్ఎం వెంకటసుబ్బమ్మ క్రీడా పోటీలను ప్రారంభించారు. మండల ఇన్‌చార్జ్, పీఈటీ నాగరాజు మాట్లాడుతూ అండర్ 14 విభాగంలో జరిగిన క్రీడా పోటీల్లో త్రోబాల్ వేంపెంట జెడ్పీహెచ్‌ఎస్, ఖోఖో పాములపాడు జెడ్పీహెచ్‌ఎస్, వాలీబాల్ ఏపీ మోడల్ స్కూలు , పాములపాడు, బాల్‌బ్యాడ్మింటన్‌లో తుమ్మలూరు జెడ్పీహెచ్‌ఎస్, యోగా తుమ్మలూరు, పాములపాడు కేజీబీవీ, కబడ్డీలో మూడు పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ఎంపిక పూర్తయ్యిందన్నారు. అలాగే అథ్లెటిక్స్ లో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులను నియోజకవర్గం స్థాయికి ఎంపిక చేసినట్లు వివరించారు. క్రీడల్లో పీఈటీలు రాజశేఖర్, సాయి, పుల్లయ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

నందికొట్కూరు రూరల్: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని బిజినవేముల జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ప్రసన్నలక్ష్మి తెలిపారు. స్కూల్ గేమ్స్‌లో భాగంగా ఏరర్పాటు చేసిన బాలికల క్రీడా ఎంపిక పోటీలను ఆమె గురువారం ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థినులు క్రీడల్లో పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలను నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేస్తారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో శాప్ కోఆర్డినేటర్ రవికుమార్, మండల కో ఆర్డినేటర్ వీరన్న, ఉప సర్పంచ్ అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

మహానంది: విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బండిఆత్మకూరు ఎమ్ఈఓలు యశోద, మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల వద్ద క్రీడాపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ రామచంద్రరెడ్డి, పీడీ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ

నందికొట్కూరు: స్కూల్ గేమ్స్‌లో అండర్ -14 కబడ్డీ పోటీల్లో నవనంది స్కూల్ విద్యార్థులు విజేతలుగా డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. గురువారం పట్టణంలోని నవనంది స్కూల్ ఆవరణలో క్రీడాకారులను అభినందించారు. పీఈటీ సుబ్బన్న, షంషీర్, రాఘవేంద్ర, తదితరులు ఉన్నారు.